**SET-4**

**Series AQ@QA/C**

**Q.P. Code 11**

Roll No. | | | | | | | | |

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **7** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **12** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **7** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 2 గంటలు* | *మొత్తం మార్కులు : 40*

*Time allowed : 2 hours* | *Maximum Marks : 40*

***Instructions :***

*(i)* *This question paper contains **4** sections : **A, B, C** and **D**. **All** questions are compulsory and to be written in answer sheet only. (Must write answers to the questions of all sections)*

*(ii)* ***Section A** has 1 question with 5 inner questions. Attempt all 5 questions. (10 marks)*

*(iii)* ***Section B** has 1 questions with internal choice. Attempt any 1 question. (4 marks)*

*(iv)* ***Section C** has 4 questions with internal choice. Attempt all 4 questions. (8 marks)*

*(v)* ***Section D** has 6 questions with internal choice. Attempt all 6 questions. (18 marks)*

*(vi)* *Read the instruction given in the main question before writing the answer.*

**సూచనలు** :

(i) ఈ ప్రశ్నా పత్రం **ఎ, బి, సి** మరియు **డి** అనే **4** విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. (అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి)

(ii) **ఎ విభాగంలో** ఒక ప్రశ్నలో ఐదు అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. మొత్తం ఐదు ప్రశ్నలకు జవాబులు రాయాలి. (10 మార్కులు)

(iii) **బి విభాగం** అంతర్గత ఎంపికతో ఒక ప్రశ్నను కలిగి ఉంటుంది. ఎదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయాలి. (4 మార్కులు)

(iv) **సి విభాగంలో** అంతర్గత ఎంపికతో 4 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 4 ప్రశ్నలకు జవాబులు రాయాలి. (8 మార్కులు)

(v) **డి విభాగంలో** అంతర్గత ఎంపికతో 6 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 6 ప్రశ్నలకు జవాబులు రాయాలి. (18 మార్కులు)

(vi) జవాబులు రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను చదవండి.

## భాగం ఎ (PART A)

1. కింద అపరిచిత గద్యాంశాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను రాయండి : *5×2=10*

పందొమ్మిదో శతాబ్దం రెండోభాగం భారతదేశచరిత్రలో చాల ముఖ్యమైంది. ఈ కాలాన్ని సాంస్కృతిక పునరుజ్జీవానికి సంబంధించిన కాలంగా చరిత్రకారులు గుర్తిస్తారు. భారతీయ సంస్కృతి అభ్యుదయ మార్గంలో వికాసం చెందిన కాలం ఇది. సమాజం, మతం, సాహిత్యం, భాష మొదలైన అన్ని విషయాలోనూ చెప్పదగిన మార్పులు ఈ కాలంలో వచ్చాయి. మూఢాచారాలపైన ఆధునికులు యుద్ధం ప్రకటించారు.సంఘసంస్కర్తలు రంగ ప్రవేశం చేశారు. తెలుగు సాహిత్యంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. బెంగాల్ లో రాజారామమోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, ఆంధ్రదేశంలో కందుకూరి వీరేశలింగం, రఘుపతి వేకట రత్నం నాయుడు మొదలైనవారు సంఘసంస్కరణకు కంకణం కట్టుకున్నారు. బాల్య వివాహాలు, సతీ సహగమనం, అస్పృశ్యత మొద్దలైన దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం సాగింది. సమాజంలోనూ, సాహిత్యంలోనూ కొత్త మార్పుకోసం ఉద్యమం నడిపిన వారిలో ప్రముఖుడు కందుకూరి వీరేశలింగం.

కందుకూరి వీరేశలింగం ముఖ్యంగా స్త్రీల అభ్యుదయానికి పూనుకున్నాడు. స్త్రీలను తక్కువగా చూడటమే మన సంఘం పతనం కావడానికి కారణమని ఆయన భావించాడు. 1874 లో రాజమండ్రిలో ప్రత్యేకంగా స్త్రీలకోసం పాఠశాల ప్రారంభం కావటానికి వీరేశలింగం బోధలే కారణం. తరువాత ఆయనే స్వయంగా విద్యాసంస్థలను ప్రారంభించాడు. స్త్రీలకోసం "సతీహితబోధిని" అన్న ప్రతికను ప్రారంభించాడు. 'ఆంధ్రభాషాసంజీవని', 'పురుషార్థప్రదాయిని' అన్ని పత్రికల ద్వారా కూడా వీరేశలింగం స్త్రీల అభ్యుదయాన్ని ప్రచారం చేశాడు. స్త్రీలకోసం ప్రత్యేకంగా

'సత్యవతి చరిత్ర', 'చంద్రమతి చరిత్ర', 'నిత్యసంజీవని' వంటి రచనలు చేశాడు. తన భార్య రాజ్యలక్ష్మికి చదువు నేర్పటంతో స్త్రీ విద్యా ప్రచారం మొదలు పెట్టాడు వీరేశలింగం. రాజ్యలక్ష్మి వీరేశలింగం నిర్వహించిన ఉద్యమాలకు ఎంతగానో తోడ్పడింది. ఎన్నో కష్టాలను ఎదుర్కొని 1881 లో వీరేశలింగం తొలి వితంతు వివాహం జరిపించాడు.

వీరేశలింగం సాహిత్యంలో చాలా కృషిచేశాడు. ఆయన పరిశోధకుడు కూడా. ఆయన రాసిన "ఆంధ్రకవుల చరిత్ర" ఆయన పరిశోధనా శక్తికి తార్కాణం. సమాజంలో దురాచారాలను, అవినితిని వ్యతిరేకిస్తూ "బ్రహ్మ వివాహం", "వ్యవహార ధర్మబోధిని" అన్న నాటకాలను వీరేశలింగం రాశాడు. మొదటి నాటకం "పెద్దయ్యగారి పెళ్ళి" గా, రెండవ నాటకం "ప్లీడరు నాటకం" గా ప్రసిద్ధి పొందాయి. సంస్కరణ దృష్టితోచాలా ప్రహసనాలు కూడా ఆయన రాశాడు. అనేక శాస్త్ర విషయాలను తన రచనలద్వారా తెలుగువారికి వీరేశలింగం పరిచయం చేశాడు. 'జీసస్ క్రీస్తు', 'రామమోహన్ రాయ్' మొదలైన వారి జీవిత చరిత్రలను రచించాడు. తొలిసారిగా వచనంలో చాలా రకాల రచనలు చేసినందుకు సాహిత్యలోకం ఆయనను "గద్యతిక్కన" గా గౌరవించింది.

**ప్రశ్నలు :**

(i) మన సంఘపతనానికి కారణమేమిటని వీరేశలింగం భావించాడు ?

(ii) స్త్రీలకోసం ఆయన చేసిన రచనలు ఏమిటి ?

(iii) పందొమ్మిదో శతాబ్దం రెండోభాగాన్ని చరిత్రకారులు ఏవిధంగా గుర్తిస్తారు ?

(iv) ఏ దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం జరిగింది ?

(v) దురాచారాలను, అవినీతిని వ్యతిరేకిస్తూ వీరేశలింగం రాసిన నాటకాలేవి ? అవి ఎలా ప్రసిద్ధి పొందాయి ?

## భాగం బి (PART B)

**2.** కింద సూచించిన విధంగా పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×4=4*

(i) రాజమండ్రి దానవాయిపేటకు చెందిన శ్వేత తమ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను గురించి వివరిస్తూ జిల్లా మునిసిపల్ అధికారికి రాస్తున్నట్లుగా లేఖ రాయండి.

**(లేదా)**

(ii) అనంతపురం జిల్లా, హిందూపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న దుర్గాప్రసాద్, కరోనా నివారణా చర్యలను గురించి వివరిస్తూ, కృష్ణా జిల్లా విజయవాడ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుతున్న తన మిత్రుడు ప్రవీణ్ కు రాసినట్లుగా లేఖ రాయండి.

## భాగం సి (PART C)

**3.** కింది పద్యపాదానికి గణ విభజన చేసి, ఏ పద్యపాదమో తెలిపి, యతిస్థానాన్ని గుర్తించి సమన్వయం చేయండి : *1×2=2*

"ఈ గోదావరి సింధు నర్మదలు నీ యీదేశ సౌభాగ్య ధా"

**4.** సంధులకు చెందిన కింది పదాలలో **ఒక** దానిని విడదీసి సంధి పేరు, సూత్రం రాసి వివరించండి : *1×2=2*

(i) అక్కన్య

(ii) చిట్టెలుక

**5.** సమాసములకు చెందిన కింది పదాలలో **ఒక** దానికి విగ్రహవాక్యం రాసి, సమాసం పేరు లక్షణం రాయండి : *1×2=2*

(i) త్రినేత్రుడు

(ii) చీకటి తెరలు

6. కింది వానిలో **ఒక** దానిని గురించి అడిగిన విధంగా జవాబు రాయండి : *1×2=2*

(i) శత్రువులను మిత్రులను విపత్తులను

జయింపుము రంజింపుము భజింపుము – ఈ వాక్యము ఏ అలంకారమునకు చెందినదో తెలిపి, దాని లక్షణం రాయండి.

(ii) అర్థాంతరన్యాసాలంకార లక్షణమును రాసి, ఉదాహరణతో వివరించండి.

## భాగం డి (PART D)

7. కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానాన్ని రాయండి : *1×3=3*

(i) వృద్ధుడు చేస్తున్న సేవా కార్యక్రమం గురించి లోకం ఏమనుకునేది ?

(ii) మహిళావరణం పుస్తకంలోకి ఎంతమంది స్త్రీలను తీసుకోవాలని ఉన్నా కొద్ది మందిని మాత్రమే ఎంపిక చేసుకోవడానికి గల కారణాలు ఏమిటి ?

8. కింది వావానిలో **ఒక** వాక్యానికి సందర్భ సహిత వ్యాఖ్యను రాయండి : *1×2=2*

(i) సంప్రదాయ చరిత్రకారులు స్త్రీలను చరిత్రలో అక్కడక్కడా పౌడర్ అద్దినట్లు అద్దుతుంటారు.

(ii) అవును బాబూ ! నిజంగా అతడు అదృష్టవంతుడే !

9. కింది వానిలో **ఒక** పద్యానికి ప్రతిపదార్థాన్ని రాయండి : *1×4=4*

(i) ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే ? లేస్స ! శాంతుండవే !
నీ కంటెన్ మతిహీనులే కటకటా ! నీ వార ముష్టింపచుల్
శాఖాహారులుఁగందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్.

(ii) తన చూ పంబుధి మీఁదఁ జూచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తోఁ
క నభోవీథికిఁ బెంచి యంఘ్రు లిటియంగాఁబెట్టి బిట్టూది గ్ర
క్కున నక్కొండ యడంగఁద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్.

**10.** కింది వానిలో ***ఒక*** వాక్యానికి సందర్భ సహిత వ్యాఖ్యను రాయండి : *1×2=2*

(i) ద్వాః కవాటంబు తెఱువదు వనిత యొకతె.

(ii) పద్య సంత్రాసంతో చింతలు పారిపోతాయా ?

**11.** కింది వానిలో ***ఒక*** ప్రశ్నకు సమాధానాన్ని రాయండి : *1×3=3*

(i) మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే అనడంలో ఆంతర్యం ఏమై ఉంటుంది ?

(ii) వ్యాసుని పాత్ర స్వభావాన్ని వివరించండి.

**12.** కింది వానిలో ***ఒక*** ప్రశ్నకు వ్యాసరూప సమాధానాన్ని రాయండి : *1×4=4*

(i) హనుమంతుడు లంకలో ప్రవేశించి సీతను చూసి మాట్లాడిన విధానాన్ని వివరించండి.

(ii) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

(iii) రావణుని చంపి శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించిన విధానాన్ని వివరించండి.